డ్రైవింగ్ రూల్స్.. తల్లిదండ్రులకు చెప్పండి

విద్యార్థులకు ఆర్టీఏ అధికారుల ట్రాఫిక్ పాఠాలు

సిటీబ్యూరో, జనవరి 9(నమస్తే తెలంగాణ): చిన్నప్పటి నుంచే ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందని ఆర్టీఏ కిష్టయ్య తెలిపారు. రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా ఉన్న తాధికారుల సూచనలతో ఆర్టీఓలు తమ పరిధిలోని పాఠశాలలు, కాలేజీలు, బస్టాండ్‌లు, రైల్వే స్టేషన్ల వద్ద రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దానిలో భాగంగా గురువారం అంబర్‌పేటలోని ప్రభుత్వ పాఠశాలలో మలక్‌పేట ఆర్టీఏ అధికారుల ఆధ్వర్యంలో అవగాహన నిర్వహించారు. అమ్మా నాన్నలకు డ్రైవింగ్ రూల్స్ పాటించాలని చెప్పాలని పేర్కొన్నారు. ఎంవీఐ ఆర్.రమేశ్‌బాబు, ఏఎంవీఐ మధుసూదన్ రెడ్డి, జాన్, ఆశ్రఫ్ ఖాన్ పాల్గొన్నారు.

పని భారంతో బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ ఆత్మహత్య

దుండిగల్, జనవరి 9: పని భారంతో ఓ బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ అపార్ట్‌మెంట్ టెర్రస్‌పై నుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడింది. బాచుపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. సీఐ ఉపేందర్ తెలిపిన ప్రకారం.. ఏపీలోని పీఠాపురానికి చెందిన కోటిసత్య లావణ్య(32) బాల్తేర్ వీరమోహన్ దంపతులు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, బాచుపల్లి, కేఆర్‌సీఆర్ హరితవనం కాలనీ, ఎంఎన్ రెసిడెన్సీలోని ఫ్లాట్ నంబర్102లో నివాసముంటున్నారు. కోటి సత్యలావణ్య బాచుపల్లి రాజీవ్‌గాంధీనగర్‌లోని బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచి అసిస్టెంట్ మేనేజర్‌గా పనిచేస్తుండగా.. వీరమోహన్ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి. గురువారం బ్యాంకులో తన విధులు ముగించుకుని ఇంటికి వెళ్లిన కోటి సత్యలావణ్య తన అపార్ట్‌మెంట్ టెర్రస్‌పైకి ఎక్కి కిందకు దూకింది. వెంటనే ఆమెను స్థానిక ఎస్ఎల్‌జీ వైద్యశాలకు తరలించగా..వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు ధ్రువీకరించారు.మృతురాలి మేనమామ ఏవీఎస్‌వీ ప్రసాద్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీకి తరలించారు. కాగా, కోటిసత్యలావణ్య తనకు బ్యాంకులో పనిభారం ఎక్కువగా ఉంటుందని తరచూ చెప్పేదని ఫిర్యాదుదారుడు తన ఫిర్యాదులో పేర్కొన్నారు.

తమాషాలు చేస్తున్నారా? కబ్జాలకు సహకరిస్తారా..!

- ఇరిగేషన్ అధికారులపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఆగ్రహం
- ధర్మోనికుంట, గొల్లవాని కుంటలను సందర్శించిన హైడ్రా బృందం

శంషాబాద్ మున్సిపాలిటీలోని ధర్మోజికుంటను పరిశీలిస్తున్న హైడ్రా కమిషనర్ రంగనాథ్

సిటీబ్యూరో/శంషాబాద్‌రూరల్, జనవరి 9(నమస్తే తెలంగాణ): శంషాబాద్‌లో చెరువులపై హైడ్రా ఫోకస్ పెట్టింది. గురువారం శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని చారినగర్‌లో ఉన్న గొల్లవానికుంట, ధర్మోజి కుంటలను హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపల్ అధికారులతో కలిసి సందర్శించారు. సర్వే నంబర్ 73లో 10.12ఎకరాల గుంటల విస్తీర్ణంలో ధర్మోజి కుంట, సర్వే నంబర్104లో 22ఎకరాల 23 గుంటల విస్తీర్ణంలో గొల్లవాని కుంట ఉండాలి.. కానీ ఈ చెరువుల్లో 75శాతం లేకుండా పోయిందని, దీనికి ఎవరూ కారణమంటూ ఇరిగేషన్ అధికారులను రంగనాథ్ ప్రశ్నించారు. ఈ కుంటలలో కొందరు మట్టిని నింపి ఆక్రమణలు చేశారంటూ హైడ్రా కార్యాలయానికి ఫిర్యాదులు వచ్చాయి. దీంతో చెరువులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన హైడ్రా బృందం ధర్మోజి కుంట ప్రాంతంలో ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ పరిధిలో భారీ నిర్మాణాలు జరిగాయని, ప్రహరీ కుంట పరిధిలోకి రాదని ఇరిగేషన్ అధికారులు మొదలు చెప్పి తర్వాత రికార్డులు పరిశీలించడంతో బఫర్‌లోకి వస్తుందంటూ చెప్పడంతో రంగనాథ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ధర్మోజికుంటను పూడ్చివేస్తూ నిర్మాణం చేస్తున్నది ఎవరంటూ కమిషనర్ అధికారులను అడగగా కాంగ్రెస్ ఎమ్మెల్యే బంధువులంటూ వారు బదులిచ్చారు. బఫర్ జోన్‌లో ప్రహరీ నిర్మించిన వ్యక్తికి నోటీసులివ్వాలని, రెండురోజుల్లో సొంతంగా కూల్చివేయకపోతే ఆ తర్వాత హైడ్రా కూల్చివేతలు తప్పవని, దీంతోపాటు చెరువులో వేసిన మట్టిని కూడాఎత్తివేయించాలని సూచించారు. మరోవైపు కబ్జాదారుతో కుమ్మక్కై కాదు.. కూడదు అంటూ కాలం గడుపుతూ సమస్యను పక్కదోవ పట్టిస్తే ఇరిగేషన్ అధికారులపై కేసులు నమోదు చేస్తామంటూ హెచ్చరించారు. ధర్మోజికుంట, గొల్లవాని కుంట చెరువును కనుమరుగు చేస్తూ ప్లాట్లు చేసి అమ్ముకున్నది ఎవరంటూ స్థానిక అధికారులను రంగనాథ్ ప్రశ్నించారు. మున్సిపల్‌చైర్‌పర్సన్ భర్త మహేందర్‌రెడ్డిని చూపిస్తూ ఇతనే అమ్ముకున్నారని అధికారులు చెప్పగా కమిషనర్ ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేశారు. చెరువుల కబ్జాకు కారణమైన వారితో పాటు వారికి సహకరించిన అధికారులపై కూడా చర్యలు తప్పవంటూ ఇరిగేషన్, రెవెన్యూ అధికారులను హెచ్చరించారు.

నెక్నాంపూర్ చెరువుల పరిశీలన

మణికొండ: మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని నెక్నాంపూర్ గ్రామ చిన్న, పెద్ద చెరువులను గురువారం హైడ్రా కమిషనర్ రంగనాథ్ తన కలిసి పరిశీలించారు. స్థానికుల నుంచి వస్తున్న ఫిర్యాదుల నేపథ్యంలో గురువారం ఆయన చెరువు సరిహద్దులను పరిశీలించారు. పెద్దచెరువు ఎగువ కొన్ని నిర్మాణాలను పరిశీలించిన ఆయన ఇప్పటికే నిర్మాణాలు పూర్తి చేసుకొని ఇరిగేషన్ శాఖ ద్వారా అనుమతులు పొందిన వాటిపై చర్యలు తీసుకోబోయని తెలిపారు. చిన్నచెరువు కింద బఫర్‌జోన్ పరిధిలో బహుళ అంతస్తులు నిర్మాణానికి జరుగుతున్న పనుల వివరాలు తెలుసుకున్నారు. గండిపేట తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ విక్రమ్‌రెడ్డి, మణికొండ మున్సిపల్ టౌన్‌ప్లానింగ్ అధికారి సంతోష్‌సింగ్, స్థానికులు పాల్గొన్నారు.

ధూల్‌పేటలో 2కిలోల గంజాయి పట్టివేత

ముగ్గురి అరెస్ట్

సిటీబ్యూరో, జనవరి 9(నమస్తే తెలంగాణ): గంజాయి విక్రయాలపై డేగ కన్ను పెట్టిన అబ్కారీ పోలీసులు ధూల్‌పేట, దాని పరిసర ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ధూల్‌పేటకు చెందిన రాజేందర్ సింగ్ ఇంటిపై దాడులు నిర్వహించగా.. 2.014కిలోల గంజాయి లభించింది. దీంతో నిందితుడు రాజేందర్‌సింగ్‌తోపాటు బ్రిజ్ విక్కీ, మెతోరి చెన్నయ్యలను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. వారి వద్ద నుంచి సెల్‌ఫోన్‌లు, స్కూటీని స్వాధీనం చేసుకున్నారు. అంతేకాకుండా ఈ కేసుతో సంబంధం ఉన్న ఆకాష్ సింగ్, దుర్గేశ్ సింగ్, వీరేశ్‌లపై సైతం కేసులు నమోదు చేశారు. ఎస్‌టీఎఫ్ ఈఎస్, ఆపరేషన్ ధూల్‌పేట్ ఇన్‌చార్జి నంద్యాల అంజిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ దాడుల్లో ధూల్‌పేట సీఐలు మధుబాబు, గోపాల్, ఎస్ఐలు లలిత, సైదులు, హెడ్‌కానిస్టేబుళ్లు భాస్కర్‌రెడ్డి, అజీమ్, కానిస్టేబుళ్లు ప్రకాశ్, మహేశ్, రాకేశ్, సతీశ్, ఖలీల్ తదితరులు ఉన్నారు.

అనుమానాస్పద స్థితిలో యువకుడి హత్య

జీడిమెట్ల, జనవరి 9: అనుమానాస్పద స్థితిలో ఓ యువకుడు హత్యకు గురైన సంఘటన జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన ప్రకారం... ఏపీ కడప జిల్లా తొండూరు మండలం గోటూరు గ్రామానికి చెందిన లింగాల శివకుమార్‌రెడ్డి(26) బతుకుదెరువు కోసం నగరానికి వచ్చి ఫుడ్ డెలివరీ బాయ్‌గా పని చేస్తూ చింతల్ అయోధ్య నగర్‌లో అద్దెకు ఉంటున్నాడు. కాగా, గురువారం ఉదయం తాను ఉంటున్న రూమ్‌లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకునట్లు కుటుంబసభ్యులకు వచ్చిన సమాచారంతో సంఘటనా స్థలానికి వెళ్లి చూడగా.. మృతుడి కాళ్లు, చేతులు కట్టేసి.. నోటిలో గుడ్డలు పెట్టి దర్శనమిచ్చాడు. ఇంటి యజమాని తిరుపతిని అడిగి తెలుసుకోగా.. ఉదయం నుంచి శివకుమార్‌రెడ్డి తలుపులు తీయడంలేదని, ఇతరుల సాయంతో తలుపులు పగులగొట్టి లోపలికి వెళ్లి చూడగా.. బెడ్‌రూంలో ఫ్యాన్‌కు ఉరేసుకొని మృతి చెంది ఉన్నాడని, అతడి చేతులు, కాళ్లు తాడుతో కట్టేసి ఉన్నాయని తెలిపాడు. కాగా, మృతుడి బంధువు రాంరెడ్డి విశ్వకళాధర్‌రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే చర్యలు:సీపీ

సిటీబ్యూరో, జనవరి 9(నమస్తే తెలంగాణ): బహిరంగ ప్రదేశాల(పబ్లిక్ ప్లేస్)లో మద్యం సేవించడంపై నిషేధాజ్ఞలు విధిస్తూ రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 11వ తేదీ ఉదయం 6 గంటల నుంచి వచ్చే నెల 10వ తేదీ వరకు ఈ ఆంక్షలు అమలులో ఉంటాయని తెలిపారు. పబ్లిక్ ప్లేస్‌లలో మద్యం సేవిస్తూ సాధారణ ప్రజలకు ఇబ్బందులు కల్గిస్తున్నారని, అందులో ప్రత్యేకంగా మహిళలు, పిల్లలు ఉన్నారని వివరించారు. నిషేధాజ్ఞలు ఎవరైనా ఉల్లంఘిస్తే వారిపై చర్యలు తీసుకుంటామని, ప్రతి ఒక్కరూ చట్టాన్ని గౌరవించాలని సూచించారు.

కుప్పకూలిన సెంట్రింగ్.. ఏడుగురికి గాయాలు

బండ్లగూడ, జనవరి 9: బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బండ్లగూడలో నిర్మాణంలో ఉన్న ఓ భవనం స్లాబ్‌కు సెంట్రింగ్ కొడుతుండగా.. సెంట్రింగ్ ఒక్కసారిగా కుప్ప కూలింది. దీంతో ఏడుగురు కార్మికులకు తీవ్రగాయాలు అయ్యాయి. వివరాలలోకి వెళితే.. బండ్లగూడ ప్రాంతంలో ఓ నిర్మాణ సంస్థ భవన నిర్మాణ పనులను చేపడుతున్నది. పై అంతస్తులో కార్మికులు సెంట్రింగ్ పనులను చేపడుతుండగా.. ఆకస్మాత్తుగా సెంట్రింగ్ కుప్ప కూలింది. పని చేస్తున్న ఏడుగురు కార్మికులపై సెంట్రింగ్ కుప్ప కూలడంతో వారికి తీవ్ర గాయాలయ్యాయి. తోటి కార్మికులు బయటకు తీసి వారిని దవాఖానకు తరలించారు.బండ్లగూడ జాగీర్ మేయర్ లతాప్రేమ్‌గౌడ్ ప్రమాదం జరిగిన స్థలాన్ని సందర్శించి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించారు.

వృద్ధుడి డిజిటల్ అరెస్ట్.. రూ.20లక్షలు అపహరణ

సిటీబ్యూరో, జనవరి 9(నమస్తే తెలంగాణ): మీకు వచ్చిన పార్సిల్‌లో ఐదు పాస్‌పోర్టు, 140 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్స్ ఉందని, ఈ పార్సిల్ తిరస్కరించామని ఇంటర్నేషనల్ డీహెచ్‌ఎల్ ఎక్స్‌ప్రెస్ కొరియర్ నుంచి మాట్లాడుతున్నామంటూ సైబర్‌నేరగాళ్లు ఓ వృద్ధుడిని డిజిటల్ అరెస్ట్ చేసి రూ.20లక్షలు కాజేశారు. తనకు ఆ పార్సిల్‌తో సంబంధం లేదంటూ బాధితుడు చెప్పగా.. మేం ఈ విషయాన్ని ఢిల్లీ సైబర్‌సెల్‌కు కనెక్ట్ చేస్తున్నామని వాళ్లతో మాట్లాడుకోవాలని సూచించారు. అనంతరం పోలీసులమంటూ నమ్మిస్తూ సైబర్ నేరగాళ్లు బాధితుడితో మాట్లాడారు. మీ ఆధార్‌కార్డును ఉపయోగించి నేరగాళ్లు నాలుగు బ్యాంకు ఖాతాలు తెరిచారంటూ చెప్పారు, మిమ్మల్ని విచారించాల్సి ఉందంటూ వీడియో కాల్‌లో మాట్లాడారు. మేం మాట్లాడేది చాలా సీక్రెట్‌గా ఉండాలని, లేదంటే మీ కుటుంబసభ్యులకు కూడా తెలియనీయకూడదంటూ చెప్పారు. ఆ తరువాత సైబర్‌నేరగాళ్లు సీబీఐ, ఆర్‌బీఐ లేఖలంటూ కొన్ని లెటర్లు వాట్సాప్‌లో పంపించారు. ఆ తరువాత మీరు కొంత డబ్బు చెల్లిస్తే అరెస్ట్ ఉండదని, లేదంటే అరెస్ట్ చేయాల్సి వస్తుందంటూ బెదిరించారు. మేం చెప్పే ఖాతాల్లోకి డబ్బు పంపిస్తే అవి ఆర్బీఐలో ఉన్నట్లేనని, మీ విచారణ పూర్తయిన తరువాత తిరిగి మీ డబ్బు మీకు వస్తుందంటూ నమ్మించారు. దీంతో భయంలో బాధితుడు సైబర్‌నేరగాళ్లు చెప్పినట్లు తన ఫిక్స్‌డ్ డిపాజిట్లు విత్‌డ్రా చేసి దఫదఫాలుగా రూ.20 లక్షలు సైబర్‌నేరగాళ్ల ఖాతాల్లో డిపాజిట్ చేశాడు. మరింత డబ్బు అడుగుతుండటంతో అనుమానం వచ్చిన బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

ఆర్టీసీ డ్రైవర్ అదృశ్యం

హయత్‌నగర్, జనవరి 9: ఆర్టీసీ డ్రైవర్ అదృశ్యమైన సంఘటన హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం జరిగింది. పోలీసులు తెలిపిన ప్రకారం.. హయత్‌నగర్‌లోని వీరభద్ర కాలనీకి చెందిన పెరుమళ్ల రాజేశ్వర్(41), వృత్తిరీత్యా ముషీరాబాద్ డిపోలో ఆర్టీసీ కండక్టర్‌గా పనిచేస్తున్నాడు. గత నెల 14న ఉదయం 11.30 గంటలకు డ్యూటీకి వెళ్తున్నానని చెప్పి వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. అతడి వద్ద ఉన్న సెల్‌ఫోన్ స్విచ్ఛాఫ్ వస్తున్నది. దీంతో ఆందోళనకు గురైన కుటుంబసభ్యులు, అతడి అహకీ కోసం చుట్టుపక్కలతోపాటు బంధువుల వద్ద వెతికినా ఫలితం దక్కలేదు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

అదృశ్యమైన మహిళ దారుణ హత్య

శంషాబాద్ రూరల్, జనవరి 9: ఇటీవల అదృశ్యమైన మహిళ హత్యకు గురైన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు, కుటుంబసభ్యులు తెలిపిన ప్రకారం.. శంషాబాద్ మండలంలోని రామంజాపూర్ తండాకు చెందిన ముడావత్ సురేశ్ భార్య ధూళి(35) గత నవంబర్ నెల 10వ తేదీన స్వగ్రామం నుంచి భర్తతో కలిసి బస్సులో శంషాబాద్‌కు చేరుకున్నారు. కాని భర్త శంషాబాద్‌లో బస్సు దిగి చూడగా.. ఆమె కన్పించలేదు. దీంతో భర్త సురేశ్ భార్య కోసం ఎంత వెతికినా ఫలితంలేకపోవడంతో నవంబర్ 13వ తేదీన పోలీసులకు ఫిర్యాదు చేశాడు. శంషాబాద్ రూరల్ పోలీస్‌స్టేషన్‌లో మహిళ అదృశ్యంపై కేసు నమోదు చేశారు. అయితే సురేశ్ అమ్మనాన్నలు శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో సాతంరాయి పరిధిలోని ఓ వ్యవసాయ క్షేత్రంలో పని చేస్తున్నారు. భర్త సురేశ్‌తో శంషాబాద్‌కు వచ్చిన ఆమె భర్త కనిపించకపోవడంతో అత్తమామల వద్దకు వెళ్లింది. అదే రోజు అత్తామామలు ధూళిని హత్య చేసి పూడ్చిపెట్టి ఇంటికి వచ్చారు. అనంతరం వారు మీ అమ్మ చచ్చి పోయింది. మనము అందరం ఓ దేవాలయం వద్దకు వెళ్లి నిద్ర చేసి వద్దామని మనవళ్లకు చెప్పారు. అయితే వెంటనే ఆ పిల్లలు వారి మామకు చెప్పారు. మామతో పాటు కుటుంబసభ్యులు వారిని గట్టిగా నిలదీయగా.. ఆమె ను చంపి పూడ్చిపేసినట్లు ఒప్పుకున్నారు. పోలీసులకు సమాచారం అందించగా.. గురువారం శంషాబాద్ రూరల్ సీఐ నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో పూడ్చిపెట్టిన ప్రదేశంలో జేసీబీలతో శవాన్ని బయటికి తీశారు. అక్కడే పోస్టుమార్టం నిర్వహించారు. కేసు వివరాలు త్వరలో వివరిస్తామని పోలీసులు తెలిపారు.

Maharana Pratap Co-operative Urban Bank Ltd.
TA-1459, AMBERPET, HYDERABAD DISTRICT

ELECTION NOTICE

All the members of the Maharana Pratap Co-operative Urban Bank Ltd., TA-1459, Amberpet, Hyderabad district are hereby informed that the State Co-operative Election Authority, Telangana State, Hyderabad has issued election notification for conduct of election to the Board of Directors of the bank on 24.01.2025 and issued detailed election schedule as shown below;

DETAILED PROGRAMME

DATE	TIME	PROGRAMME	PLACE
16.01.2025 17.01.2025 & 18.01.2025	11:00 a.m. to 3:00 p.m.	Filing of the nominations for the post of Board of Directors	At the seat of the society i.e., Maharana Pratap Cooperative Urban Bank Ltd., TA 1459, Amberpet, Hyderabad
19.01.2025	11:00 a.m. to 3:00 p.m.	Scrutiny of Nominations and Publication of Final List after scrutiny	
20.01.2025	From 11:00 a.m. to 5.00 p.m.	Withdrawal of Nominations	
20.01.2025	5:30 p.m.	Publication of Final List of Nominations	
24.01.2025	From 9:00 a.m. to 4:00 p.m.	POLLING	Maharana Pratap Function Palace Road No.6, Amberpet, Hyderabad
24.01.2025	From 4:30 p.m. onwards	Counting of Votes and Declaration of Results	

The nomination forms may be obtained from the Election Officer or person authorized by her on written request on 16.01.2025,17.01.2025 and 18.01.2025 from 11.00 a.m.to 3.00 p.m.
* For further details contact the Election Officer - Cell No. 9989297298

Sd/-
(N. Dhatri Devi)
Joint Registrar / Election Officer

Date : 09.01.2025

NOTE : The members are requested to bring Photo Identity cards issued by the Society or other proof of Photo Identity for the purpose of identification at the Polling Station.

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర
జోనల్ కార్యాలయం: ఇం.నెం. 4-3-448 నుండి 460 & 465 నుండి 468, మొదటి అంతస్తు, వినూత్న పెట్టీస్ మెజెస్టీ, గోపాల్ బాగ్, బ్యాంక్ స్ట్రీట్ దగ్గర, కోఠి, హైదరాబాద్.

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6)కు నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ ఆ-కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తాకట్టు పెట్టిన/ఛార్జ్ చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులు **బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, సెక్యూర్డ్ క్రెడిటార్** యొక్క అధీకృత అధికారిచే **నిర్మాణాత్మక/భౌతిక/లాంఛనప్రాయ** స్వాధీనం చేసుకున్నవి దిగువ తెలిపిన రుణగ్రహీత(లు)/హామీదారు(లు) నుండి **బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర,** సెక్యూర్డ్ క్రెడిటార్‌కు ఉన్న బకాయి మొత్తం + దానిపై వర్తించిన వడ్డీ మరియు భవిష్యత్ వడ్డీ ప్లస్ ఖర్చులు మరియు ఇతర చార్జీలు రాబట్టుకొనుట కొరకు **"ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా"** మరియు **"అక్కడ ఏమున్నదో అదే"** ప్రాతిపదికన **28-01-2025**నవిక్రయించబడతాయని ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది.

క్ర.సం.	రుణగ్రహీత మరియు హామీదారు పేరు	బకాయి మొత్తం
1	1) **మెసర్స్ నవజీవన్ ఎంటర్‌ప్రైజెస్,** డి.నెం.8-2-109, చెరువు సమీపాన, కర్మాన్‌ఘాట్, సరూర్‌నగర్, హైదరాబాద్, తెలంగాణ-500079. 2) **మెసర్స్ నవజీవన్ ఎంటర్‌ప్రైజెస్,** ఇం.నెం.4-102/1, ప్లాట్ నెం.6, ఇన్నాపూర్, హయత్‌నగర్ మండలం, రంగారెడ్డి, తెలంగాణ-500070. 3) **శ్రీ కిషోర్ కుమార్ చౌదరి, యజమాని,** 7-3-70, బైరమల్‌గూడ, సాగర్ రింగ్ రోడ్, సరూర్‌నగర్, హైదరాబాద్-500079. 4) **శ్రీ కిషోర్ కుమార్ చౌదరి,** ఫ్లాట్ నెం.209, 2వ అంతస్తు, ఆధిష్ఠ పెవిలియన్, MMS హాస్పిటల్ మరియు అక్షర స్కూల్ దగ్గర, మల్లికార్జున్ నగర్, సాగర్ రింగ్ రోడ్, హైదరాబాద్-500079. 5) **శ్రీ జయంతి పటేల్ (హామీదారు),** 7-3-70, బైరమల్‌గూడ, సాగర్ రింగ్ రోడ్, సరూర్‌నగర్, హైదరాబాద్-500079. 6) **శ్రీ జయంతి పటేల్ (హామీదారు),** ఇం.నెం.4-102/1, ప్లాట్ నెం.6, ఇన్నాపూర్, హయత్‌నగర్ మండలం, రంగారెడ్డి, తెలంగాణ-500070.	**రూ. 1,04,99,898/-** (ఒక్క కోటి నాలుగు లక్షల తొంభై తొమ్మిది వేల ఎనిమిది వందల తొంభై ఎనిమిది రూపాయలు మాత్రమే) + దానిపై వర్తించని వడ్డీ మరియు భవిష్యత్ వడ్డీ ప్లస్ ఖర్చులు మరియు ఇతర చార్జీలు
	స్థిరాస్తి వివరణ: శ్రీ కిషోర్ కుమార్ చౌదరి మరియు శ్రీ జయంతి పటేల్‌కి చెందిన ఇన్నాపూర్, హయత్‌నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ వద్ద గల సర్వే నెం.154, 237, 238 మరియు 239లో 2187 చ.అ. ప్రింట్ ఏరియా గల 267 చ.గజాలు విస్తీర్ణం, ప్లాట్ నెం.6లో నెం.4-102/1 కలిగిన ఇల్లు యావత్తు, **సరిహద్దులు:** ఉత్తరం: ప్లాట్ నెం.5, దక్షిణం: ప్లాట్ నెం.7, తూర్పు: 30 అ.వెడల్పు రోడ్ పడమర: ప్లాట్ నెం.13.	
	రిజర్వు ధర: రూ. 64,60,000/-	**బయానా (EMD): రూ. 6,46,000/-**
2	1) **మెసర్స్ బెనెక్స్ ఇండస్ట్రీస్,** ప్లాట్ నెం.40 మరియు 41, ఫేజ్ IV, IDA చెర్లపల్లి, మేడ్చల్ మల్కాజ్గిరి, హైదరాబాద్-501301. 2) **మెసర్స్ బెనెక్స్ ఇండస్ట్రీస్,** నమోదిత కార్యాలయం: డి.నెం.8-3-222/1/1/సి, మధురా నగర్, యూసుఫ్‌గూడ, మెయిన్ రోడ్, హైదరాబాద్-500038. 3) **శ్రీ సురేష్ పంచరియా,** ఇం.నెం.8-3-678/42/ఇ/6, 7, 8/ఎ, ఫ్లాట్ నెం.413, మైహోమ్ అపార్ట్‌మెంట్స్, నవోదయ కాలనీ, ఎల్లారెడ్డి గూడ, హైదరాబాద్-500073. 4) **శ్రీ యేసువర్ధన్ దేశాయి,** 17-2-314/1/ఎ/1, ప్లాట్ నెం.1, కుర్మగూడ, సైదాబాద్, హైదరాబాద్-500059.	**రూ. 3,56,54,232/-** (మూడు కోట్ల యాభై ఆరు లక్షల యాభై నాలుగు వేల రెండు వందల ముప్పై రెండు రూపాయలు మాత్రమే) + దానిపై వర్తించని వడ్డీ మరియు భవిష్యత్ వడ్డీ ప్లస్ ఖర్చులు మరియు ఇతర చార్జీలు
	స్థిరాస్తి వివరణ: కుర్మగూడ, సైదాబాద్, హైదరాబాద్-500059 వద్ద గల, ఇం.నెం.17-2-314/1/ఎ/1 కలిగిన, సర్వే నెం.89లో (భూమి ఏరియా) 233.33 చ.గజాలు విస్తీర్ణం ప్లాట్ నెం.1 వద్ద గల గ్రౌండ్, మొదటి, రెండవ మరియు మూడవ అంతస్తులు కలిగిన భూమి/ ఇల్లు యావత్తు, **సరిహద్దులు:** ఉత్తరం: 20' వెడల్పు రోడ్, తూర్పు: పొరుగువారి భూమి, పడమర: పొరుగువారి భూమి, దక్షిణం: పొరుగువారి భూమి.	
	రిజర్వు ధర: రూ. 1,56,00,000/-	**బయానా (EMD): రూ. 15,60,000/-**
3	**M/s నీర ఇంటరేషనల్, ప్రొప్రయిటర్: శ్రీ రతన్ పిల్లూమ్** ఇం.నం.8-2-598/A/9/1, ASCI కాలనీ, రోడ్ నం. 10, బంజారాహిల్స్, హైదరాబాద్ - 500035. 2. **శ్రీ రతన్ పిల్లూమ్,** ఇం.నం. 8-2-686/7/7/C, శ్రీ లక్ష్మీ నిలయం, రోడ్ నం. 12, బంజారాహిల్స్, హైదరాబాద్ - 500034	**రూ. 4,45,68,832/-** (నాలుగు కోట్ల నలభై ఐదు లక్షల అరవై ఎనిమిది వేల ఎనిమిది వందల ముప్పై రెండు రూపాయలు మాత్రమే) + దానిపై వర్తించని వడ్డీ మరియు భవిష్యత్ వడ్డీ ప్లస్ ఖర్చులు మరియు ఇతర చార్జీలు
	స్థిరాస్తి వివరణ: హైదరాబాద్, నల్లకుంట వద్ద గల రాయల్ విల్లాగా పిలువబడే MCH నం. 2-1-461, 2-1-462, 2-1-462/2, 2-1-463 కలిగిన ఆవరణలో కామన్ ఏరియాలు, బాల్కనీలు మరియు కార్ పార్కింగ్‌తో సహా 3115 చ. అ.విస్తీర్ణం, 1వ అంతస్తు, ఫ్లాట్ నం. F1వద్ద గల వాణిజ్య స్థిరాస్తి మొత్తం. **వాణిజ్య ఫ్లాట్ సరిహద్దులు:** ఉత్తరం: ఖాళీ, దక్షిణం: ఖాళీ, తూర్పు: స్టెయిర్ కేస్ మరియు ప్యాసేజ్, పడమర: ఖాళీ. **మొత్తం భూమి సరిహద్దులు:** ఉత్తరం: శ్రీ యాదవ్ ఇల్లు, దక్షిణం: శ్రీ అర్జున్ రావు ఇల్లు, తూర్పు: శ్రీ ఇ.వి. అశోక్ రావు ఇల్లు, పడమర: ఉస్మానియా యూనివర్సిటీ రోడ్	
	రిజర్వు ధర: రూ.1,81,75,000/-	**బయానా (EMD): రూ.18,17,500/-**
4	1) **M/s కన్ని పాలిమర్స్, శ్రీమతి ఊటుకూరు వాణి,** ప్రొప్రయిటర్, ఫ్లాట్ నం. 501, 5వ అంతస్తు, కొటారి బివి రెసిడెన్సీ, ప్లాట్ నం. 24 & 25, సర్వే నం. 415, ద్వారకానగర్, దమ్మాయిగూడ గ్రామం, నాగారం గ్రామం, కీసర మండలం, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా 500083. యూనిట్ చిరునామా: ప్లాట్ నం. 374, రామకృష్ణనగర్, చెంగిచెర్ల గ్రామం, మేడిపల్లి మండలం, మేడ్చల్ జిల్లా. 2) **శ్రీమతి ఊటూకూరు వాణి, కన్ని పాలిమర్స్** యొక్క ప్రొప్రయిటర్ , ఫ్లాట్ నం. 501, 5వ అంతస్తు, కొటారి బివి రెసిడెన్సీ, ప్లాట్ నం. 24 & 25, సర్వే నం. 415, ద్వారకానగర్, దమ్మాయిగూడ గ్రామం, నాగారం గ్రామం, కీసర మండలం, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా 500083. 3) **శ్రీ ఊటుకూరు నరేంద్ర కుమార్ రెడ్డి, హామీదారు,** ఫ్లాట్ నం. 501, 5వ అంతస్తు, కొటారి బివి రెసిడెన్సీ, ప్లాట్ నం. 24 & 25, సర్వే నం. 415, ద్వారకానగర్, దమ్మాయిగూడ గ్రామం, నాగారం గ్రామం, కీసర మండలం, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా 500083.	**రూ. 98